# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :330 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 30-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ



న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది.

భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్, త్రివిధ దళాధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి భారత్ కృతనిశ్చయంతో ఉందని మరోసారి స్పష్టం చేశారు. హహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిస్తామని అన్నారు.జాతీయ భద్రతాంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే కేబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ బుధవారంనాడు కీలక సమావేశం జరుపనుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించనున్నారు. ఈ కీలక సమావేశానికి ముందుగానే మోదీ నివాసంలో త్రివిధ దళాధిపతులు, అజిత్ దోవల్ తదితురులు మంగళవారం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదల.. ఎప్పుడంటే..

హైదరాబాద్, ఏప్రిల్ 29: తెలంగాణలో 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. రేపు అంటే బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం 1.00 గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. రవీంద్రభారతీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారని విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కుతోపాటు మొత్తం మార్కులు,గ్రేడ్‌ను పొందుపరచనున్నారు.

## పాకిస్తాన్‌కే వెళ్లిపోండి.




మన దేశంలో పుట్టి.. మన దేశంలో ఉంటూ.. కొందరు పాకిస్తాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారు. అలాంటి వాళ్లు సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నట్టు.. అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.. పహల్గామ్ ఘటనపై కొందరు స్పందిస్తున్న తీరుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పహల్గామ్ అమరులకు జనసేన నివాళు 2లో

### ఆపరేషన్ కగార్‌పై మంత్రి

## సీతక్క రియాక్షన్



వరంగల్, ఏప్రిల్ 29: మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగలవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉ

## మిస్ వరల్డ్ పోటీలపై సీఎం సమీక్ష..



హైదరాబాద్, ఏప్రిల్ 29: మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న పార్టిసిపెంట్స్‌కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు.

ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు,పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..



కామారెడ్డి: కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మాజీ సీఎం కేసీఆర్ తట్టుకోలేక పోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. మళ్లీ అధికారం కోసం కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇవాళ( మంగళవారం) లింగంపేట్ మండలం షెట్‌పల్లిలో భూ భారతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. భూ భారతి చట్టం పేదలకు చుట్టమని తెలిపారు. భూ భారతి చట్టాన్ని 9 నెలలు మేథోమధనం చేసి రూపొందించామని అన్నారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ సర్కారు లక్ష్యమని తెలిపారు. ధరణి చట్టంలో నాడు ఎలాంటి రూల్స్ లేవని చెప్పారు. భూ భారతి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ధరణితో రైతులు కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ధరణితో ఏర్పడ్డ భూ వివాదాలన్నీ భూ భారతి ద్వారా 2లో

## పాకిస్తాన్ పంథాను అనుసరిస్తోన్న కాంగ్రెస్..



కాంగ్రెస్‌కు రాజకీయాలు చేయడం మీద ఉన్న శ్రద్ధ దేశ భద్రత, దేశ ప్రజలపై లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి డు కిషన్ రెడ్డి అన్నారు. కాశ్మీర్ ఫైల్స్ సినిమాను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ.. హిందువులను కాల్చి చంపితే సరిగా స్పందించడంలేదని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా దేశం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వం అలుపెరగని పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. పహల్గామ్ విషాదం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఉగ్రవాదాన్ని ఖండించడానికి భారతదేశానికి అండగా నిలుస్తున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్‌కు వంతపాడుతోందని కిషన్‌రెడ్డ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అగౌరవపరిచేందుకు, అణగదొక్కడానికి కాంగ్రెస పార్టీ సోషల్ మీడియాను ఉపయోగించడం చూడటం నిజంగా సిగ్గుచేటు అని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.మన దేశం పొరుగు దేశంతో పెరుగుతున్న ఉద్రిక్తతలను ఎదుర్కొంటున్న 2లో

## ఆపరేషన్ కగార్‌పై మంత్రి

# సీతక్క రియాక్షన్

ంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది.

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..

పరిష్కారం అవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కింది స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే స్పెషల్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. సర్వే అధికారులు లేనందున చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. త్వరలో 6 వేలమంది ప్రైవేటు సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. పాస్‌బుక్‌లో సర్వే మ్యాప్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పైలెట్ గ్రామాల్లో జూన్ 2వ తేదీ నాటికి వందశాతం భూ సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పారు. జూన్ 2వ తేదీ నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు అన్ని మండలాల్లో భూ వివాదాల పరిష్కారమవుతాయని తెలిపారు. మే 5వ తేదీ లోగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని.. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రాబోయే ఐదేళ్లు 20 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. తరతరాల నుంచి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# పాకిస్తాన్‌కే వెళ్లిపోండి.

లు అర్పించింది. ఉగ్రదాడి మృతులకు పవన్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కల్యాణ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని.. కొందరు ఇండియాలో ఉండి పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారు. పాకిస్తాన్‌ను ప్రేమించేవాళ్లు ఆ దేశానికి వెళ్లిపోవచ్చంటూ పవన్ సూచించారు. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని.. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదంటూ పవన్ చెప్పారు. కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెక్యులరిజం పేరుతో కొందరు సౌత్ కాంగ్రెస్ నేతలు పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు..పాకిస్తాన్‌తో యుద్ధం రావచ్చు, రాకపోవచ్చు.. పాకిస్తాన్‌తో యుద్ధం రావచ్చు, రాకపోవచ్చు.. కానీ అందరూ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవడానికైనా సిద్ధం కావాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. అతి మంచితనం చూపిస్తే ఇంటికొచ్చి కాల్చేస్తారన్నారు. భారతదేశంలో దాడి జరిగినప్పుడు సెక్యులరిజం అంటూ కాంగ్రెస్ నాటకాలు వేస్తే అంగీకరించేదిలేదన్నారు. మతం ప్రాతిపదికన చంపుతాం అంటే చూస్తూ ఊరుకోమంటూ పవన్ పేర్కొన్నారు.మధుసూదన్ కుటుంబానికి జనసేన రూ.50 లక్షల ఆర్థిక సాయం.. టెర్రరిస్ట్ ఘాతుకానికి బలైన మధుసూదన్ కుటుంబ సభ్యులకు జనసేన తరపున 50 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఎలాంటి అవసరాలకైనా జనసేన సిద్ధంగా ఉందన్నారు. సింగపూర్లో అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తన కుమారుడికి ఇప్పుడు అర్ధరాత్రి మేడపై నుంచి పడిపోతున్నట్టు కలలు వస్తున్నాయని..అలాంటిది మధుసూదన్ పిల్లలకు ఎలాంటి ట్రామా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్లో ఉత్తీర్ణత సాధించిన అంబటి శ్రీధర్ కు ఘనంగా సన్మానం



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన అంబటి శ్రీధర్ ఆర్మీ రిక్రూట్మెంట్లో ఉత్తీర్ణత సాధించి ఈ దేశ సేవకై ట్రైనింగ్ కు వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఎస్ ఆర్ పి హెచ్ ఈ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య మరియు జనరల్ సెక్రటరీ పగిడిపల్లి సతీష్, ట్రెజరర్ ఆవుల రాజు అంబటి శ్రీధర్ కు షాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబటి శ్రీధర్ కు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ముందు ముందు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పాకిస్తాన్ పంథాను అనుసరిస్తోన్న కాంగ్రెస్..

సమయంలో, ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వంతో సంఘీభావంగా నిలబడాలి. బదులుగా, వారు పాకిస్తాన్, ఉగ్రవాదుల స్వరాన్ని ప్రతిధ్వనించడానికి ఎంచుకున్నారు. బాధ్యతను పూర్తిగా వదిలివేశారు. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ నాయకుల ఆలోచనలు కలవరపెట్టే విధంగా వారి మాటల్లో స్పష్టంగా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పాకిస్తాన్‌కు అనుకూలంగా, భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. పాకిస్తాన్ కాంగ్రెస్ నాయకుల పోస్ట్‌లను రీట్వీట్ చేస్తున్న వాస్తవం వారి మధ్య ఉన్న అనుచితమైన సంబంధాన్ని తెలియజేస్తుందన్నారు. పహల్గామ్ సంఘటన తర్వాత, పాకిస్తాన్ ప్రవర్తన పట్ల అన్ని వర్గాల భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిస్సందేహంగా సందేశం పంపారు. అయినప్పటికీ, ప్రధానమంత్రి, భారత ప్రభుత్వం, భారత సైన్యానికి మద్దతు ఇవ్వడం తమ విధిని మరచిపోయిన కాంగ్రెస్, ఉగ్రవాదుల భాషలో మాట్లాడటాన్ని ఎంచుకుంది. ఇది అత్యంత అవమానకరమైన చర్య అని కేంద్ర మంత్రి మండిపడ్డారు. ప్రధానమంత్రి ఫోటోను అవమానించి, “గయాబ్” అని పోస్ట్ చేసిన కాంగ్రెస్ చర్య, కాంగ్రెస్ పార్టీ శత్రు దేశానికి మద్దతు ఇస్తుందనికి నిదర్శనం అన్నారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలి

## నూతన మండల సమాఖ్య అధ్యక్షురాలుగా పులి పంపుల మమత ఎన్నిక

దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్):పొదుపు సంఘాల్లోని సభ్యులంతా ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దశల వారిని ప్రోత్సహించేందుకు అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నధన డిపిఎం వరలక్ష్మి అన్నారు, దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మండల స్థాయి గ్రామైక్య సంఘాల వివోలు అధ్యక్ష కార్యదర్శులు వ్యాపారులపై ఔత్సాహిక మహిళల సమావేశం మంగళవారం చందన మండల సమాఖ్య అధ్యక్షురాలుగా పులి పంపుల మమత ను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షురాలుగా కొలుపుల లక్ష్మి, కార్యదర్శిగా మునిగో%శీ%డ శారద, సహాయ కార్యదర్శి అమృతం యమునా, కోశాధికారిగా శైలజ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ. మహిళా సంఘాలకు వివిధ రకాల రుణాలు ఇస్తుండగా మహిళలు తాత్కాలిక పనులకు పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు, ఇకపై ఈ రుణాలతో పూర్తిస్థాయిలో వ్యాపారులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో, ఏపీఎం వెంకట్ రెడ్డి నాగేశ్వరరావు, సిసి సోమనారాయణ, మాజీ అధ్యక్షురాలు నల్ల ఉమా, సంధ్య, వెంకన్న,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేట్ లో ఉచిత కరాటే శిక్షణ శిబిరం



కాజీపేట్ ఏప్రిల్ 29 నమస్తే హైదరాబాద్ ఈ వేసవికాల సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులకు శుభవార్త. స్పార్ట్స్ కాయ్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఇండియా వారు మే 01వ తారీఖు నుండి మే 25వ తారీకు వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కరాటే అకాడమీ ఫౌండర్ నాయిని సదానందం ఒక ప్రకటనలో తెలియజేసినారు. కరాటే శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి మరియు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ, ఈ కరాటే శిక్షణ శిబిరాన్ని కాజీపేట లోని రైల్వే మజ్దూర్ యూనియన్ మీటింగ్ హాల్లో ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ యొక్క శిక్షణ శిబిరానికి కోచ్ గా సి.హెచ్. దీపక్ సాయి బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ వ్యవహరిస్తారు. ఈ సదవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ పేర్లను ఏప్రిల్ 30వ తారీఖు సాయంత్రం 6:00 గంటల లోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరినారు. పూర్తి వివరములకు ఈ క్రింది నంబర్లకు 8106460678, 9849639227 కాల్ చేయండి.

మా ప్రత్యేకత:-

1) స్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.
2) అందరికీ ఓరియంటల్ వెపన్స్ శిక్షణ ఇవ్వబడును.
3) ఇంటి వద్ద కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును

# మే డే ను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): ప్రపంచ కార్మిక దినోత్సవం మే ఒకటో తారీకు నాడు మేడే కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో సిపిఎం సిఐటియు జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు రెడ్డి రాజుల నారాయణ అధ్యక్షత వహించగా సింగారపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన మేడే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. దేవరుప్పుల కమ్యూనిస్టు ఉద్యమానికి పుట్టిన ఊరుగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ. నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేస్తున్నారని. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం. దళితులకు. గిరిజనులకు రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం పాలన నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, గడ్డం యాదగిరి, కొప్పుల ఉప్పలయ్య, చింత మైసయ్య, దాస గాని సుమ, శ్రీను నాయక్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా నివాళులు అర్పించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మృతుల కుటుంబాలకు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమీషనర్లు, సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,జగదీశ్వర్ గౌడ్ . మాట్లాడుతూ పాకిస్తాన్ దేశ ద్రోహులను తక్షణమే మట్టి కురిపించాలని హెచ్చరించారు. పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండేలా భారత ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలు ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించేందుకు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్ల వెంకటేష్ గౌడ్ ,అధికారులు జీహెచ్ఎంసీ తదితర డివిజన్ కార్పొరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ గోపి నగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు మరియు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డి తో కలిసి స్థానికవాసుల తో రచ్చబండ వేదికగా వారి ఫిర్యాదులను కార్పొరేటర్ రాగం స్వీకరించారు. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపి నగర్, నెహ్రూ నగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫుర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం నేతలు





మహబూబాబాద్ ఏప్రిల్ 29 (నమస్తే హైదరాబాద్)
మహబూబాబాద్ (మానుకోట) జిల్లా కేంద్రం లోనీ వి ఆర్ ఎన్ గార్డెన్ లో జాతీయ మాల మహానాడు సంఘం అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు మరియు నూతన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ నిప్పు కణిక సామాజిక ఉద్యమ కెరటం డా. అద్దంకి దయాకర్ కు ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం , జిల్లా ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి మోహన్ మాల సంఘం యువ నాయకులు గుమ్మడి రాము, మంతూరీ గోపి తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధతకు పక్కాగా అడుగులు..

అమరావతి విషయంలో గతంలో జరిగిన పొరపాట్లు రిపీట్ కాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయ్యారు.. అందుకోసం పక్కాగా అడుగులు వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం..అమరావతిని పక్కన పెట్టి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు ఉద్యమబాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అందువల్ల ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు స్పష్టం చేశారు.అభివృద్ధి అవసరాల మేరకే తదుపరి భూ సమీకరణరాజధాని భూసమీకరణపై కూడా రైతుల అనుమానాలకు క్లారిటీ ఇచ్చారు చంద్రబాబు. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని.. అభివృద్ధి అవసరాల మేరకే తదుపరి భూ సమీకరణ ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న కౌలుతో అవసరాలు తీరడం లేదని రైతులకు మరింత సాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి -మంత్రి సీతక్క




మేడ్చల్ జిల్లా..ఘట్ కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని రైజ్ టు లీడ్ - 2025 పేరుతో యూత్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (రాష్ట్ర మహిళా , శిశు సంక్షేమ శాఖ )మంత్రి సీతక్క విచ్చేశారు.
తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువతులు , మహిళలకు రాజకీయాల్లో ఎలా ఎదగాలి , నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలన్న అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
సితక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి, మరి ముఖ్యంగా రాజకీయాలలో క్రియాశీల పాత్ర వహించాలని, వచ్చిన మహిళలను ఉద్దేశించి అన్నారు. ఇక్కడ విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ , మేడ్చల్ అసెంబ్లీ వజ్రేష్ యాదవ్ , మాజీ జడ్పీ ఛైర్మన్ సునీత మహేందర్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్ , తోటకూర రాహుల్, యూత్ అధ్యక్షులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మిస్సింగ్



ఘట్కేసర్ ఏప్రిల్ 29 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ లో నివాసముండే ఉడుతల వినయ్ (22) చర్లపల్లి ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. తేదీ 28.4.2025 నాడు ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి పనికి వెళ్లినాడు, సాయంత్రం ఫోన్ చేసి ఈరోజు కంపెనీలో ఓటీ చేస్తున్నానని చెప్పాడు, ఉదయం ఫోన్ చేయక ఫోన్ స్విచ్ ఆఫ్ ఉ ండటంతో తెలిసిన ప్రదేశాలు వెతికి, ఎలాంటి ఆచూకీ దొరకపోవడంతో, 29.4.2025న పోలీస్ స్టేషన్లో తండ్రి ఉడతల యాదగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## మళ్లీ వార్తల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్



హైదరాబాద్, ఏప్రిల్ 29: తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఆ జాబితాలో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ సైతం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎక్స్ ఖాతా వేదికగా మరోసారి స్మితా సబర్వాల్ స్పందించారు. ఆ క్రమంలో తన బదిలీపై ఆమె ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా భగవత్ గీతలోని శ్లోకాన్ని “కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన.. అంటూ ఆమె తన పోస్టును ప్రారంభించారు. నిర్లక్ష్యం చేసిన పర్యాటక శాఖను నాలుగు నెలల్లో పట్టాలెక్కించానన్నారు. అలాగే జవాబుదారితనంలో పర్యాటక శాఖకు గుర్తింపు సైతం తీసుకు వచ్చానని చెప్పారు. అదే విధంగా హైదరాబాద్ వేదికగా జరగనున్న మిస్ వరల్డ్ అందాల పోటీల గురించి సైతం ఆమె ప్రస్తావించారు. ఒక గ్లోబల్ ఈవెంట్‌కు అవసరమైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పునాది వేశానని .. ఇది అనేక అవకాశాలకు తలుపు తీస్తోందని తాను విశ్వసిస్తున్నానని తెలిపారు. స్మితా సభర్వాల్ చేసిన ఈ పోస్ట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు.ఇక ఇటీవల హైదరాబాద్ శివారులోని కంచ గచ్చిబౌలి భూముల కేటాయింపు వ్యవహారంలో.. స్మితా సభర్వాల్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే ఆమెపై బదిలీ వేటు పడి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతూన్నారు.

# పేద విద్యార్థులను ఆదుకున్న అర్తిమల్ల ఫ్రెండ్స్ సర్కిల్



నమస్తే హైదరాబాద్ : ఎదకూరపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అర్తిమల్లరమేష్ రమేష్ ఫ్రెండ్ సర్కిల్ చదువులలో రాణిస్తున్న పేద విద్యార్థులకు సహాయం చేశారు చదువుల తల్లులకు బాసట నిలిచారు ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్, పెదకూరపాడు మాజీ ఎంపీపీ గల్లా బాబురావు అన్నారు... 75 తాళ్లూరు గ్రామానికి చెందిన చిలువూరి లింగయ్య అనారోగ్యంతో మంచానికే పరిమితమై చదువులో ఉన్నతంగా రాణిస్తున్న తన ఇద్దరు కుమార్తెలు పరమేశ్వరి, శ్రీలక్ష్మి లను ఉన్నత చదువులను చదివించేందుకు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి పెదకూరపాడు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ శాశ్వత ధర్మకర్త, వైజాగ్ మహిత రియల్ ఎస్టేట్ నిర్వాహకులు పొట్టి నాగమల్లేశ్వరరావు సదరు విద్యార్థులను చదివించేందుకు ముందుకు వచ్చారు... సోమవారం రాత్రి శ్రీ శక్తి పీఠంలో విద్యార్థునులకు గ్రామ పెద్దల చేతు ల మీదగా 25000 సమకూర్చారు... జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ రూ 10000, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ రూ 10000, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మక్కెనసాగర్ 5000 చొప్పున మొత్తం 50వేల రూపాయలను స్థానిక వాసవి అమ్మవారి గుడి ఆవరణలో లింగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు... చదువులో విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తే నాలుగు సంవత్సరాల పాటు చదువుకు ప్రోత్సాహం అందిస్తామని దాతలు పేర్కొన్నారు.. కార్యక్రమంలో సంఘం డైరీ అధ్యక్షుడు గుండపనేని భాష, త్రిశక్తి పీఠం వాసవి అమ్మ వారి గుడి ఆలయ నిర్మాణ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తెలుగుజాతి ప్రతీక, ఆత్మగౌరవం అమరావతి: ఎమ్మెల్యే ఏలూరి

- చరిత్రలో నిలిచేలా ప్రధానికి స్వాగతం
- రాజధాని కోసం ఇంటికొకరు కదలిరండి
- ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిలదీశారు
- మీ పోరాటం ఐక్యత వృధా కాలేదు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం అడుగులు
- తాడికొండ సభలో ఎమ్మెల్యే ఏలూరి



నమస్తే హైదరాబాద్ :
అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవం... ఆత్మగౌరవ ప్రతీకాని అమరావతి కోసం మీరు చేసిన త్యాగం వృధా కాలేదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీకి అఖండ స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. ఈ మహా యజ్ఞానికి ఇంటికి ఒకరు చొప్పున కదిలి వచ్చి ప్రధానికి జేజేలు పలకాలన్నారు. రాక్షస పాలనలో రాజధాని కోసం మీరు పోరాడిన తీరు అమోఘం అన్నారు. మొక్కవోని దీక్షతో ఐక్యంగా రాజధాని అమరావతి కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యద్భుత ఆలోచనలు ప్రతిభ ముందు చూపుతో మళ్లీ రాజధాని పునర్మాణానికి పూనుకున్నారని పేర్కొన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రన్న చేస్తున్న యజ్ఞానికి అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి మళ్లీ దొంగలు ముష్కరులు సైకోలు ప్రయత్నిస్తున్నారని వారికి బుద్ధి చెప్పే విధంగా ప్రధానమంత్రి మోదీ కి స్వాగతం పలకాలన్నారు. గత ఐదేళ్లలో జగన్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధి అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు.

అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం తో రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీకి పలికే స్వాగతం దేశ చరిత్రలో నిలిచేలా ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చంద్రన్న అమరావతిని రూపుదిద్దనున్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.




త్రివినాగ్, తాసిల్దార్ చిరంజీవి,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.... గ్యాస్ గోడౌన్ లో ప్రమాదాలు జరిగేటప్పుడు అత్యవసర సమయాల్లో తీసుకునే చర్యలపై సిబ్బందికి సూచనలు ఇచ్చిన అగ్నిమాపక శాఖ అధికారులు... అక్రమ రేషన్ బియ్యం పలు ప్రాంతాలలో పెద్ద ఎత్తున పట్టుబడటంతో రేషన్ గోడౌన్లను ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపిన అధికారులు...

నమస్తే హైదరాబాద్ : మార్కాపురం లోని గ్యాస్ ,రేషన్ గోడౌన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ , సబ్ కలెక్టర్ వెంకట్

# అనిత హాస్పిటల్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు



నమస్తే హైదరాబాద్ : చీరాల: బాపట్ల జిల్లా చీరాల అనిత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అడవిపల్లిపాలెం పంచాయితీ కృపానగర్ లో నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు పాల్గొని గ్రామంలోని సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనిత హాస్పిటల్ డాక్టర్ అనిత గారు మాట్లాడుతూ గ్రామంలోని పలువురికి జనరల్ మెడిసిన్ ఆర్థో గైనకాలజిస్ట్, డెంటల్,మరయు గ్యాస్ట్రో సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్యులు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు అని ,అనిత హాస్పిటల్ ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి మరెన్నో ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించి నిరుపేద ప్రజలకు వైద్యం అందిస్తామని డాక్టర్ అనిత తెలిపారు.

# జీవిని, మక్కెన ను కలిసిన సౌమిత్ చౌదరి



నమస్తే హైదరాబాద్ : : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామ వాస్తవ్యులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులుని, మరియు గుంటూరు డీసీసీబీ ఛైర్మన్?గా నియమితులైన వినుకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ జీవి, మక్కెన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు

# బీసీల సంక్షేమం , కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్

నమస్తే హైదరాబాద్ : చీరాల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మంగళవారం చీరాలలో టిడిపి పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. బీసీల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. చీరాల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. మే రెండో తేదీన జరిగే ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.



# చీరాల టిడిపి పట్టణ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

## దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు




నమస్తే హైదరాబాద్ : చీరాల: చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని మంగళవారం ఎమ్మెల్యే కొండయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలంటూ సీఐ సుబ్బారావుకు ఫిర్యాదు చేశారు. అవిశ్వాసం తీర్మానాన్ని నిలిపివేయాలంటూ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడమే కాకుండా ఎమ్మెల్యే పై వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. విచారించి కేసు నమోదు చేయాలని కోరారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు

నమస్తే హైదరాబాద్ : ఈరోజు వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మల్లెపాక సమ్మయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు







సత్యనారాయణ మాట్లాడుతూ: –

రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలని పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగాన్ని జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

అనంతరం

యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ:–

కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ సీనియర్ నాయకులు బిర్రు చంద్రయ్య జక్కి గోపాల్ బిర్రు భాస్కర్ వెంకన్న శ్రీపాది శీను మహమ్మద్ జాఫర్ సంపత్ రెడ్డి గిరగోని యాదగిరి గుండేటి శివాజీ బిర్రు సురేష్ బిర్రు రమేష్ పరశరాములు బిర్రు అరుణ్ ఆరెల్లి నాగరాజు నూనె హరీష్ పురుగుజ వినీత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు.

## దీనజనులకు జన బాంధవుడిలా నిలుస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నమస్తే హైదరాబాద్ : హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65, 66వ డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలో గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 23లక్షల 03వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.






అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:–

పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు..

గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి, కనపర్తి కిరణ్ మరియు డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి జెస్సికా - జెర్మియా ని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.



నమస్తే హైదరాబాద్ : మంగళవారం రోజున, వర్ధన్నపేట మండలంలోని దివిటిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి కంధికా ఏళ్ళాస్వామి – రజినీ ల కూతురు జెస్సికా – జర్మియా మొదటి పుట్టిన రోజు వేడుకలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా బిసి సెల్ కార్యదర్శి గజ్జెల సదయ్య, కట్రియాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం

## పాల్గొన్న వరంగల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ పడాల రాహుల్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు



నమస్తే హైదరాబాద్ :

హైదరాబాద్ :– మంగళవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నాగోల్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశానికి జాతీయ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్లువారు మరియు జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ లు ముఖ్య అతితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి పడాల రాహుల్ మరియు వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు తో కలిసి వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం కోసం కృషి చేయాల్సిన వ్యూహాలు తెలిపారు. మరియు యువజన కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు తీసుకోవాల్సిన బాధ్యత గూర్చి వివరించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొట్టేలా సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు జాతీయ మరియు రాష్ట్ర సమన్వయ కర్తలు దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు జన్నపురెడ్డి ఋగ్వేదిరెడ్డి, వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, అయినవోలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.

**సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన మంత్రి పొంగులేటి, కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, కమీషనర్, మేయర్, ఎమ్మెల్యే నాగరాజు.**





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి.ఆర్ నగర్ నందు సన్న బియ్యం లబ్ధిదారుల గృహంలో రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర అటవీ ,దేవాదాయ%డ% పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి సహంక్తి భోజనం చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో పేద ప్రజల మనసును దోచుకున్న సీఎంగా రేవంత్ రెడ్డి పేరుగాంచారు. అలాగే పేదల కడుపు నింపేందుకు పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తున్నారని తెలిపారు.

# ఆర్ఆర్‌బీ రైల్వే పరీక్షలు రాసే అభ్యర్థులకు అలర్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 29: భారతీయ రైల్వేశాఖ ఆధ్వర్యంలో నియామకాల కోసం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ).. వివిధ పోస్టుల నియామాకాలను వరుస పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తదనుగుణంగా ఆర్ఆర్‌బీ పరీక్షలను ఇబ్బంది లేకుండా, సజావుగా నిర్వహించడానికి అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలను జారీ చేసింది. ఈ సూచనలను పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాలని తెలుపుతూ ప్రకటన జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని సూచించింది.అంటే ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, మొబైల్ ఫోన్లు, పేజర్, గడియారాలు, ఇయర్‌ఫోన్, బ్లూటూత్ ఆధారిత పరికరాలతోపాటు మైక్రోఫోన్, హెల్త్ బ్యాండ్‌లు, కాలిక్యులేటర్లు, పుస్తకం, పెన్, పేపర్, పెన్సిల్, ఎరేజర్, పౌచ్, స్కేల్, రైటింగ్-ప్యాడ్, బెల్టులు, హ్యాండ్‌బ్యాగ్, క్యాప్, పర్స్ కెమెరా, వాటర్ బాటిల్, ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు వంటివి పరీక్షా కేంద్రంలోకి తీసుకురావద్దని, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తన ప్రకటనలో పేర్కొంది. పరీక్షా కేంద్రం లోపలికి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న ఈ-కాల్ లెటర్ మాత్రమే అనుమతిస్తామని, పరీక్షా కేంద్రం లోపలికి అభ్యర్థులు ఎటువంటి పెన్ను, పెన్సిల్ వంటివి తీసుకెళ్లకూడదని ఆర్ఆర్‌బీ స్పష్టం చేసింది. పరీక్ష సమయంలో అభ్యర్థులకు సిబ్బంది పెన్నులు అందిస్తారని తెలిపింది. బయోమెట్రిక్స్ నమోదుకు ఆటంకం కలుగకుండా అభ్యర్థులు తమ చేతులు, కాళ్లపై గోరింటాకు లేదా హెన్నా పెట్టుకోవద్దని సూచించింది. తనిఖీ సమయంలో మంగళసూత్రంతో సహా అభ్యర్థులు లోహపు దుస్తులు, మతపరమైన చిహ్నాలు, గాజులు, ఆభరణాలు, బ్రాస్‌లెట్‌లను ధరించి ఉన్నట్లు గుర్తిస్తే.. వారి కాల్ లెటర్‌లో ఆ వస్తువులకు సంబందించి తగిన ఆమోదం ఉంటేనే పరీక్షా హాలులోకి అనుమతి ఉంటుంది. లేనిపక్షంలో అట్టి వస్తువులు కలిగి ఉన్నవారిని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డుమీద రాస్తారోకో



**నమస్తే హైదరాబాద్ :** వీపనగండ్ల: మండలం పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని గత వారం రోజుల నుంచి ఐకెపి కేంద్రం వారు కొనుగోలు చేయనందువల్ల రైతులు మంగళ వారం రోజు రోడ్డుమీద రాస్తారోకో నిర్వహించారు. రైతులు భాస్కర్ రెడ్డి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఐకేపీ సిబ్బంది వారు ఉన్నత అధికారుల యొక్క ఆదేశాల ప్రకారంగా మట్టి ఉందని, తాలు ఉందని, రైస్ మిల్లర్స్ తిరస్కరిస్తున్నారని రైస్ మిల్లు వారి యొక్క సాకు వ్యవహారాన్ని రైతులపై రుద్ది అదనపు తూకం చేయించుకోవాలని రైస్ మిల్లర్స్ మరియు ఉన్నతాధికారులు రైతులను దోపిడి చేయాలని పన్నాగం వేసి మరియు ఇతర కారణాలు చెప్పి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పాలు చేయడం జరిగింది. దీన్ని నిరసిస్తూ గోవర్ధనగిరి గ్రామ రైతులు లివరి తాలు



మిషన్ ను రోడ్డుపై పెట్టి గతంలో మాదిరిగానే రైతుల నుంచి వరి కొనుగోలును ఎలాంటి అదనపు నిబంధనలు పెట్టకుండా కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ఆందోళన చేయడం జరిగింది . దీనికి స్పందించిన వీపనగండ్ల మండల తాసిల్దార్రైతులతో చర్చించి రైతుల యొక్క డిమాండ్స్ తో కూడుకున్న వినతి పత్రాన్ని తీసుకుని, పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేసి, బుధవారం ఐకెపీ కేంద్రాల ద్వారా తిరిగి కొనుగోలు చేసే విధంగా ప్రయత్నిస్తున్నానని చెప్పగా వారి వాగ్దానం ప్రకారంగా రైతులు తమ ఆందోళనను విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఎం ఆంజనేయులు, కె భాస్కర్ రెడ్డి , ఏ మోహన్ రెడ్డి, ఏ సత్యనారాయణ రెడ్డి ,బి చిన్న బిచ్చారెడ్డి ,ముంత పరమేష్, గుంటి నరసింహ, గుంటి మహేష్, వసంత వెంకటేశ్వర్లు, ఈర్ల ఈశ్వరయ్య ,మహబూబ్ పాషా, రమణయ్య మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే నాగరాజు.

- భూ భారతి చట్టం పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్న ఎమ్మెల్యే నాగరాజు.
- భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను సరళమైన భాషలో రైతులకు ప్రజలకు వివరించాలన్న ఎమ్మెల్యే నాగరాజు
- ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఎమ్మెల్యే నాగరాజు.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సందర్భంగా నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఉర్సుగుట్ట నాని గార్డెన్స్ నందు స్థానిక శాసన సభ్యురాలు అటవీ పర్యావరణ %డ% దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి వర్యులు కొండా సురేఖ అధ్యక్షతన నిర్వహించిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా





రెవిన్యూ గృహ నిర్మాణాల %డ% పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నగర మేయర్ గుండు సుధారాణి, జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ :-

భూ సమస్యల్లో పెండింగ్ సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా అవకాశం ప్రజలకు దొరికిందని అన్నారు. ధరణి చట్టంలో ఆర్ఓఆర్ మ్యుటేషన్‌లో వివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఈ వివాదాలపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. భూ భారతిలో అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, వారం రోజుల గడువుతో నోటీసులు ఇచ్చి సమస్యను పరిష్కరించడానికి వీలుందని వెల్లడించారు. ధరణి కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను ఈ కొత్త చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి ద్వారా మన భూమికి నాలుగు దిక్కుల ఎవరెవరు ఉన్నారు, వాటి సర్వే నంబర్లతో కూడిన మ్యాప్ ఉంటుందని తెలిపారు. దీనివల్ల మన భూమి హద్దులను ఎవరూ చెరపలేరని అన్నారు. భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు, రైతులకు అర్థమయ్యే సరళమైన భాషలో ముఖ్యమైన అంశాలను తెలిపే విధంగా కరపత్రాన్ని రూపొందించి గ్రామాలలో ప్రజలకు అందించాలని కలెక్టర్ కి సూచించారు. ధరణిని అడ్డం పెట్టుకొని గత పాలకులు వేల ఎకరాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో సత్య పాల్ రెడ్డి, ఉమారాణి, ఎమ్మార్వోలు ఇక్బాల్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ఏదైనా సంస్థాగత నిర్మాణమే ముఖ్యం

**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు.**

**నమస్తే హైదరాబాద్ :**
జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఎంపీ చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి, పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, లింగం యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ:-



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే,రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే నాయకుల చుట్టూ తిరిగే వారికీ కాకుండా, ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. పార్టీలోకి ముందు వచ్చామా, వెనక వచ్చామా అన్నది ముఖ్యం కాదని, పది మందిని కదిలించి, పది ఓట్లు వేయించే వారే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అన్ని రకాలుగా ఉన్నప్పుడే ముందుకు వెళ్ళగలమని తెలిపారు. పార్టీకి నమ్మకంగా పని చేయడంతో పాటు ప్రజల కష్టసుఖలలో పాలు పంచుకోవాలి, పది రూపాయలు ఖర్చు పెట్టగలగాలి అప్పుడే రాజకీయాలలో ముందుకు వెళ్ళగలమని





తెలిపారు. నేను ఏ పార్టీలో ఉన్నా నమ్మకంగా పని చేస్తానని వెల్లడించారు. కొంత మంది ఒకే పార్టీలో ఉంటూ స్వంత పార్టీ నాయకుల పైనే ప్రెస్ మీట్లు పెట్టి మరి విమర్శలు చేస్తారని, సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెడతారు అని అన్నారు. అది మంచి పద్ధతి కాదని సూచించారు.

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు. పిసిసి మార్గదర్శల మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయాన్ని వెల్లడించారు.

రాష్ట్రం ఇప్పుడు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, ఇప్పటికే స్తొమతకు మించి కేసీఆర్ అప్పులు చేశాడాని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆరఎస్, బీజేపీ పార్టీలు తీవ్రమైన దాడి చేస్తున్నాయని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా ఒక్కటే అనే నినాదంతో ముందుకు వెళ్లాలని అప్పుడే ప్రత్యర్థిని దెబ్బకోట్టగలమని పేర్కొన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయుడవే మన లక్ష్యమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి లకావత్ దన్వంతి, పిసిసి నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు.





**నమస్తే హైదరాబాద్ :**
ఈ రోజు భూ భారతి చట్టంపై రైతులందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి విచ్చేసిన రెవిన్యూ గృహ నిర్మాణ %డ% పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వరంగల్ మమునూర్ ఎయిర్పోర్ట్ నందు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు నగర మేయర్ గుండు సుధారాణి

# ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట.

- **ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**
- **కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**నమస్తే హైదరాబాద్ :** స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ:-
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండలంలో తానేదార్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క తానేదార్ పల్లి గ్రామంలోనే 112ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 600అడుగులు మించకుండా ఇళ్ల నిర్మాణం చేసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం లోగ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆ దిశగా



అధికారులు, లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు.
రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.
ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి విషయంలో 15ఏళ్ళు నష్టపోయామని అన్నారు. ఎమ్మెల్యే ఎవరు అంటే చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు.






ఇప్పుడు ఎమ్మెల్యే ఎవరు అంటే కడియం శ్రీహరి అని గర్వంగా చెప్పుకునే విధంగా నా పని తీరు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్క ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. వందల ఎకరాలు, వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్న వారు ఈ రోజు మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. త్వరలోనే విశ్వనాథపురం క్రాస్ రోడ్ నుండి తమ్మడపల్లి (జీ) వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## కుటుంబం కోసం కార్పెంటర్ పని..

సౌత్ ఇండస్ట్రీ నుంచి నార్త్ వరకు నటనలో తనదైన ముద్ర వేశాడు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించాడు. సహజ నటనతోనే కాకుండా డిఫరెంట్ స్టైల్, యాటిట్యూడ్, మేనరిజంతో యూత్?లో క్రేజ్ సొంతం చేసుకున్నాడు. దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఐదు దశాబ్దాలుగా సినీరంగంలో సత్తా చాటుతున్నాడు. ఇప్పటికీ అతడి స్టైల్, యాక్టింగ్, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదు. ఏడు పదుల వయసులోనూ బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. ? చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకుని దినసరి కూలీగా మారాడు. కార్పెంటర్, కండక్టర్ ఇలా ఎన్నో పనులు చేసి ఫ్యామిలీకి అండగా నిలబడ్డాడు. కానీ ఇప్పుడు అతడు పాన్ ఇండియా స్టార్ హీరో. అతడు మరెవరో కాదు.. సూపర్ స్టార్ రజినీకాంత్. సినిమాల్లోకి రాకముందు రజినీకాంత్ బస్ కండక్టర్ గా పనిచేసిన సంగతి తెలిసిందే. 1950 డిసెంబర్ 12న బెంగుళూరులోని మరాఠీ కుటుంబంలో జన్మించాడు రజినీ. అసలు పేరు శివాజీ రావు గైక్వాడ్. చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన ఆ తర్వాత ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఇంటిని నడిపించే బాధ్యతను తీసుకున్నాడు. బెంగళూరు ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్‌లో కండక్టర్‌గా కూడా పనిచేశాడు. నటనపై ఆసక్తితో కండక్టర్‌గా పనిచేస్తూనే కొన్ని స్టేజ్ షోస్ ఇచ్చాడు. అదే సమయంలో ఒక వార్త పత్రికలో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి సినిమాల్లో నటించేందుకు కోర్సులు అందిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. తన స్నేహితుడి సహాయంతో నటనా సంస్థలో చేరాడు. మొదట్లో కన్నడలో పలు నాటకాల్లో పాల్గొన్నాడు. మహాభారతంలోని దుర్యోధనుడిగా రజినీ నటనకు ప్రశంసలు అందుకున్నాడు. రజనీకాంత్ తమిళ చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించే ముందు తమిళ భాష నేర్చుకున్నాడు. ఆయన మొదటి చిత్రం అపూర్వ రాగంగల్. ఇందులో కమల్ హాసన్ సైతం నటించారుతమిళంతోపాటు తెలుగులోనూ పలు సినిమాల్లో నటించాడు. అలాగే అందా కానూన్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత హిందీలో భగవాన్ దాదా, ఆటాంక్ హి ఆటాంక్, చాల్ బాజ్ వంటి చిత్రాల్లో నటించాడు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో వెండితెరపై తనదైన ముద్రవేశారు రజినీ. సినిమాలతోపాటు ఇటు రాజకీయాల్లోకి రావాలనుకున్నారు. కానీ అప్పటికే అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న రజినీ తన ఆలోచనను మార్చుకున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ చిత్రంలో నటిస్తున్నారు.



## నల్ల యాలకులతో దిమ్మతిరిగే ఆరోగ్య ప్రయోజనాలు..?



యాలకులు ప్రతి వంటింట్లోనూ ఉండే మసాలా దినుసు. అయితే, యాలకులు లేత ఆకుపచ్చ రంగులో ఉండి, వంటకాలకు మంచి సువాసనను అందిస్తాయని మనందరికీ తెలుసు. కానీ, ఇందులో పెద్ద యాలకులు కూడా ఉంటాయని చాలా మందికి తెలియదు. ఇవి కాస్తా నలుపు రంగులో ఉంటాయి. ఈ నల్ల యాలకులు తీసుకుంటే చాలా సమస్యలు దూరమవుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్, విటమిన్ సి, పొటాషియం, మొదలైన ముఖ్య పోషకాలు ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి.నల్ల యాలకులు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలతో నిండి ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నల్ల యాలకులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, అసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తాయి. నల్ల యాలకులు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో నిండి ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నల్ల యాలకులు నోటిలోని బ్యాక్టీరియాను చంపి, పళ్ళ నొప్పులు, చిగుళ్ళ వ్యాధుల నుండి రక్షిస్తాయి. నల్ల యాలకులు శరీరంలోని వాపును తగ్గిస్తాయి. నల్ల యాలకులు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి ఆందోళన, ఒత్తిడిని తగ్గిస్తాయి.

## కస్టమర్లకు దిమ్మదిరిగే ఆఫర్.. ఓలా స్కూటర్లపై రూ.40 వేల తగ్గింపు!



ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకుపోతున్నాయి. కంపెనీ వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తూ వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి. ఇక పెట్రోల్,డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఓలా తన ఎలక్ట్రిక్ వాహనాలపై బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. అక్షయ తృతీయ శుభ సందర్భానికి ముందు ఓలా ఎలక్ట్రిక్ మొత్తం %ూ%1 పోర్ట్‌ఫోలియోపై ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలతో సహా 72-గంటల ఆఫర్లను ప్రకటించింది. 72 గంటల రష్‌లో భాగంగా వినియోగదారులు %+వఅ 2, +వఅ% 3 మోడళ్లపై భారీ తగ్గింపును అందిస్తోంది. ఓలా ఎస్1 పోర్ట్ పోలియోపై బంపర్ రాయితీని ప్రకటించింది. జెన్2, జెన్3 మోడళ్లపై ఏకంగా రూ.40వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. అంతేకాదు.. ఉచితంగా వారంటీని కూడా అందిస్తోంది. ఈ తగ్గింపు ఆఫర్లు ఏప్రిల్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉండనున్నాయి. అయితే ఓలా ఎంపిక చేసిన స్కూటర్లపై మాత్రమే ఈ ఆఫర్ల ఉండనుంది. అంతేకాదు బుకింగ్ చేసుకున్న స్కూటర్లను ఒకే రోజులో కస్టమర్లకు డెలివరీ చేయనుందిఓలా జెన్2 ఎస్1 ఎక్స్ 2%ఎౌష్ట్ర% బ్యాటరీ సామర్థ్యంతో ఉన్న స్కూటర్ ధర రూ.67,499 (ఆఫర్లతో కలిపి)ఉంది. అలాగే 3%ఎౌష్ట్ర% బ్యాటరీ స్కూటర్ ధర రూ.83,999 ఉండగా, 4%ఎౌష్ట్ర% బ్యాటరీ కలిగిన స్కూటర్ ధర రూ. 90,999 వరకు ఉంది. అలాగే %ూ%1 ప్రో ధర రూ.1,11,999 నుంచి ప్రారంభం అవుతాయి. జెన్3 పోర్ట్‌ఫోలియోలో ఎస్1 ఎక్స్ తరహాలో తీసుకువచ్చిన స్కూటర్లలో 2%ఎౌష్ట్ర% బ్యాటరీ వేరియంట్ ధర రూ.73,999 ఉండగా, అదే 3%ఎౌష్ట్ర% రేటు రూ.92,999 వద్ద ఉంది. అలాగే 4%ఎౌష్ట్ర% ధర రూ.1,04,999, అలాగే %ూ%1 ఎక్సం 4%ఎౌష్ట్ర% బ్యాటరీతో ఉన్న స్కూటర్ ధర రూ.1,09,999 ఉంది. అలాగే %ూ%1 ప్రోం 4%ఎౌష్ట్ర% స్కూటర్ ధర రూ.1,48,999 ఉండగా, 5.3%ఎౌష్ట్ర% కలిగిన బ్యాటరీ స్కూటర్ ధర రూ.1,88,200, %ూ%ప్రో 3%ఎౌష్ట్ర% బ్యాటరీ స్కూటర్ ధర రూ.1,12,999 ఉంది. అలాగే 4%ఎౌష్ట్ర% బ్యాటరీ ఉన్న స్కూటర్ వేరియంట్ ధర రూ.1,29,999గా ఉంది.

## కష్టాన్ని గుర్తుచేసుకుని ఆనందంతో ఉప్పొంగిన వైభవ్ తండ్రి..



సోమవారం సాయంత్రం, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన పేలవమైన బ్యాటింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున గుజరాత్ టైటన్స్‌పై జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 35 బంతుల్లోనే అజేయ శతకాన్ని బాదిన అతను, జట్టును ఎనిమిది వికెట్ల తేడాతో గెలిపించాడు. ఈ ఘన విజయంతో వైభవ్ సూర్యవంశీ స్వస్థలమైన బీహార్ రాష్ట్రం సమస్తీపూర్ పట్టణం సంబరాల్లో మునిగిపోయింది. అతని ఇంటి వద్ద స్నేహితులు, పొరుగువారు పటాకులు పేల్చి ఘనంగా జరుపుకున్నారు.తండ్రి సంజీవ్ సూర్యవంశీ ఆనందం దీపావళి ఆరు నెలలు ముందే వచ్చేసింది, అంటూ ఎమోషనల్‌గా స్పందించారు వైభవ్ తండ్రి సంజీవ్. షుభ్‌మన్ గిల్‌ను ఆదర్శంగా తీసుకుని, తన ఇంటి వెనుక భాగంలో సిమెంట్ పిచ్ నిర్మించి, తన కుమారుడిని శిక్షణ ఇచ్చిన ఆయన, ఇప్పుడు తన ఆశయాలను వైభవ్ రూపంలో ఫలించలేదు. వైభవ్ అద్భుతంగా ఆడాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ సాధించి, జట్టును గెలిపించాడు. మా ఇంట్లో ఇప్పుడు పండుగ వాతావరణం ఉంది, అంటూ పేర్కొన్నారు.

లక్ష్మణ్, ద్రావిడ్ శిష్యుడిగా వైభవ్‌వైభవ్‌కు జాతీయ క్రికెట్ అకాడమీ (%చీజూ%)లో వీవీఎస్ లక్ష్మణ్ మెంటార్‌గా ఉన్నారు. ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ నేతృత్వంలో శిక్షణ పొందుతున్నాడు. వైభవ్ కోచ్ మనీష్ ఓజా మాట్లాడుతూ, "లక్ష్మణ్ సర్ రెండు సంవత్సరాలపాటు ఆయనను శిక్షించారు. ఇప్పుడు ద్రావిడ్ సర్ ఆయనను గైడ్ చేస్తున్నారు," అన్నారు.

బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ప్రశంసలు13ఏళ్ల వయసులోనే రాజస్థాన్ రాయల్స్ ద్వారా ఎంపికైన వైభవ్ తన సాంకేతిక నైపుణ్యంతో ఎంతోమంది ఆదరణ పొందాడు. బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ మాట్లాడుతూ, "వైభవ్ ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతుడు. అతని బ్యాట్ డౌన్‌స్వింగ్ అద్భుతంగా ఉంటుంది. అలాంటి శక్తిని ఉత్పత్తి చేయడానికి అది ప్రధాన కారణం. 14ఏళ్ల వయసులో అలా ఆడడం నిజంగా అసాధారణం, అని అన్నారు.

వైభవ్ తండ్రి సంజీవ్ కూడా ఈ అభివృద్ధికి రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యాన్ని కృతజ్ఞతగా అభినందించారు. "వైభవ్ కష్టపడ్డాడు, కానీ రాయల్స్ మేనేజ్‌మెంట్ నిజంగా అతన్ని పెంచింది. ఇప్పుడు ఆ ఫలితాలు కనబడుతున్నాయి," అని అన్నారు. వైభవ్ బ్యాక్‌యార్డ్ పిచ్ ఇప్పుడు కలలను నిజం చేసే దృఢ సంకల్పానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తోంది. అతని రాబోయే మ్యాచుల్లో ఆ తేజస్సు కొనసాగుతుందని నమ్మకంగా చెప్పొచ్చు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..